# మెరిడియన్ హెల్త్ దగ్గర ఆర్థిక సహాయ కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయి

**ఆర్థిక సలహాదారులు:**

ఆర్థిక సహాయ కార్యక్రమాలు, దరఖాస్తు ప్రక్రియ గురించి సమాచారం అందించడానికి మరియు దరఖాస్తు పూర్తిచేయడంలో సహాయం అందించడానికి మెరిడియన్ హెల్త్ ఫైనాన్షియల్ యొక్క సలహాదారులు అందుబాటులో ఉన్నారు. మెరిడియన్ హెల్త్ ఫైనాన్షియల్ కౌన్సిలర్లు ఈ క్రింది స్థలాలలో ఉన్నారు:

Jersey Shore University Medical Center, Neptune
Ocean Medical Center, Brick
Riverview Medical Center, Red Bank
Southern Ocean Medical Center, Manahawkin
Bayshore Community Hospital, Holmdel
Meridian Family Health Center, Neptune
Jane H Booker Family Health Center, Neptune
Booker Behavioral Health Center, Shrewsbury
Parkway 100 Behavioral Health Center, Neptune
Raritan Bay Medical Center, Perth Amboy

ఆర్థిక సహాయ సలహాదారులు ఈ కింది స్థలాలలో ఇంటర్వ్యూల కొరకు మరియు మీ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి అందుబాటులో ఉన్నారు. అప్పాయింట్మెంట్ కోసం, దరఖాస్తుదారులు ఈ నంబర్ ను సంప్రదించాలి 732 212-6505.

**మీ ఆర్థిక సహాయ అప్పాయింట్మెంట్ కొరకు ఏమి తీసుకురావాలి:**

ఆర్థిక సహాయ దరఖాస్తుదారులు గుర్తింపు పత్రాలు, న్యూ జెర్సీలో నివసిస్తున్నట్టుగా రుజువు పత్రాలు, ఆదాయ రుజువు పత్రం, మరియు బ్యాంక్ స్టేట్మెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలి.

**దరఖాస్తు నిర్ణయానికి ప్రకటన:**

అందరు దరఖాస్తుదారులూ 10 రోజుల లోపుగా, వారి దరఖాస్తు ఆమోదించబడిందా లేక తిరస్కరించబడిందా అని తెలియపరుస్తూ ఒక నోటిసు అందుకుంటారు, ఆ నిర్ణయానికి వివరణ కూడా వ్రాత పూర్వకంగా ఇవ్వబడుతుంది.

బీమాలేని రోగులకు మెరిడియన్ హెల్త్ ఆర్థిక సహాయ కార్యక్రమాలు అందచేస్తుంది. బీమాలేని రోగి ఎవరంటే, ప్రభుత్వ కార్యక్రమాలతో కూడుకొని, ఎటువంటి ఆరోగ్య బీమా లేని రోగి.

**ఆర్థిక సహాయం ఎలా పొందాలి:**

**దృంష్టాంతం 1:** మీ దగ్గర ఎటువంటి బీమా లేదు.

- మీరు ఓపెన్ ఎన్ రోల్మెంట్ సమయంలో హెల్త్ ఇన్సూరెన్స్ ఎక్స్ఛేంజ్ www.healthcare.gov ద్వారా బీమా కొరకు దరఖాస్తు చేయవచ్చు
- ఫెడరల్ పావర్టీ లెవెల్ (ఎఫ్ పి ఎల్) ప్రకారం మీ కుటుంబ వార్షిక ఆదాయం 138% కు సమానంగా లెదా తక్కువగా ఉన్నట్లయితే మీరు న్యూ జెర్సీ రాష్ట్ర మెడికల్ ప్రోగ్రామ్ కు అర్హులు కావచ్చు. హాస్పిటల్ కోరిన సందర్భంలో, మీరు మెడికైడ్ కోసం దరఖాస్తు చేయాలి, దరఖాస్తు ప్రక్రియలో సంపూర్ణంగా సహాయపడాలి, మరియు ప్రతీ సంవత్సరం మీ మెడికైడ్ ఇన్సూరెన్స్ ని పునరుద్ధరణ చేయాలి.

**దృష్టాంతం 2:** మీరు మెడికైడ్ కోసం దరఖాస్తు పెట్టుకున్నారు, కానీ రాష్ట్రం దానిని తిరస్కరించింది లేదా హెల్త్ ఇన్సూరెన్స్ ఎక్స్ఛేంజ్ మూసి ఉండడం జరిగింది.

- మీరు న్యూ జెర్సీ హాస్పిటల్ కేర్ పేమెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ కు అర్హులు కావచ్చు. ఇది హాస్పిటల్ సేవలను మరియు కొన్ని ప్రత్యేక డాక్టర్ విసిట్ లను కవర్ చేస్తుంది. ఈ కార్యక్రమానికి పరిగణించబడడానికి, మీరు చారిటీ కేర్ అప్లికేషన్ వాడుతూ దరఖాస్తు పెట్టుకోవాలి మరియు దరఖాస్తు ప్రక్రియలో సంపూర్ణంగా సహకరించాలి. మిమ్మల్ని అమౌంట్స్ జనరలీ బిల్డ్ కన్నా ఎక్కువ చార్జ్ చేయరు.

**దృష్టాంతం 3:** మీరు మెడికైడ్ లేదా న్యూ జెర్సీ హాస్పిటల్ కేర్ పేమెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ కు అర్హులు కారు.

- మీరు న్యూ జెర్సీ రాష్ట్ర మెడికైడ్ లేదా న్యూ జెర్సీ హాస్పిటల్ కేర్ పేమెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్, ఈ రెండిటికీ కూడా అర్హులు కాకపోయినట్లైతే, మీకు బీమాలేని ప్రైసింగ్ తగ్గింపు ధరలకు లభ్యమౌంతుంది. ఎమర్జన్సీ సేవలకు లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన సేవలకు సాధారణంగా బిల్ చేయబడే మొత్తాలకన్నా ఎక్కువ మీకు చార్జ్ చేయడం జరగదు మరియు అత్యవసర సేవలను అందుకోవడానికి మీరు ఏ సమయంలోనూ కూడా ముందుగా డబ్బు చెల్లించడం లేదా ఇతర రకాల చెల్లింపు కార్యక్రమాలలో పాల్గోనవసరం లేదు. ఎమర్జన్సీ కాని సేవలను అందుకోవడానికి మీరు బహుశా కొంత అడ్వాన్స్ డిపాజిట్ చేయనవసరం కావచ్చు.

Meridianhealth.com వద్ద మెరిడియన్ హెల్త్స్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పాలసీ యొక్క ఒక ఉచిత కాపీ మరియు దరఖాస్తు ఫారం, నీడ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్? పెజీ లో “యువర్ బిల్” కింద లభ్యమవుతాయి. ఉచిత కాపీలు ప్రతీ మెరిడియన్ హెల్త్ హాస్పిటల్ దగ్గర కూడా దొరుకుతాయి లేదా 732.902.7080 కాల్ చేయడం ద్వారా కూడా దొరుకుతాయి.